నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
బుధవారం జూన్ 05, 2024 www.navatelangana.com


## చామలకు ఎమ్మెల్యే వీరేశం సత్కారం

నవతెలంగాణ -నకిరేకల్



భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపొందిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. చామలను సత్కరించిన వారిలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి ఉన్నారు.

## నకిరేకల్‌లో టీడీపీ సంబురాలు

నవతెలంగాణ- నకిరేకల్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం నకిరేకల్ టిడిపి ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి యాతాకుల అంజయ్య, నాయకులు నక్క రాంబనేష్ ముదిరాజ్, గద్దపాటి వెంకటేశ్వర్లు, దొమ్మాటి సైదులు, పసుపులేటి కృష్ణారెడ్డి, అంతటి రాములు గౌడ్, దోనాల వెంకట్ రెడ్డి, నకరికంటి సతీష్ కుమార్ , ఎస్ కే. లతీఫ్, గాధగోని ఏడుకొండలు , సైదులు, రావిరాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## సందీప్‌కు నివాళులర్పించిన ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ -నల్గొండకలెక్టరేట్

తిప్పర్తి మండలంలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన పోకల సందీప్ అప్పుల బాధతో సోమవారం ఆత్మహత్య చేసుకున్నాడు. సందీప్ మృతదేహాన్ని మంగళవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సందీప్ కు ఇద్దరు కుమారులు ఉన్నారు. వారి చదువులకు తన వంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు. సందీప్ మరణం వారి కుటుంబానికి తీరనిలోటన్నారు. నిరుపేద అయిన సందీప్ కుటుంబానికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని, కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, తిప్పర్తి మండల కార్యదర్శి మన్నెం బిక్షం, సిఐటియు మండల కన్వీనర్ భీమగాని గణేష్, అకిటి లింగయ్య, పోకల శశిధర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేముల పరామర్శ


నవతెలంగాణ- నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని పన్నాలగూడెం కి చెందిన వల్లాల సోమమ్మ అనారోగ్యంతో మరణించగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డుకి చెందిన జొర్రిగల శ్రీనివాస్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లాలో.. కాంగ్రెస్ హవా..

- నల్గొండ, భువనగిరి ఎంపీ స్థానాలు హస్తగతం
- అత్యధిక మెజార్టీ సాధించిన కాంగ్రెస్ అభ్యర్థులు
- రెండవ స్థానంలో నిలిచిన బీజేపీ
- మూడవ స్థానానికి బీఆర్ఎస్ పరిమితం
- అన్ని రౌండ్లలోనూ కాంగ్రెస్‌దే ఆధిక్యత




నవతెలంగాణ -మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కొనసాగింది. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటర్లు పట్టం కట్టారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, భువనగిరి పార్లమెంటు పరిధిలో గత ఆనవాయితీనే కొనసాగించారు. అందరూ అనుకున్నట్టుగానే ఈ రెండు పార్లమెంటులో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుపొందారు ముఖ్యంగా నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డి అత్యధిక మెజార్టీ సాధించి దక్షిణ భారతదేశంలోనే అగ్రస్థానంలో నిలిచారు. 23 రౌండ్లలో కౌంటింగ్ నిర్వహించగా అన్ని రౌండ్లలో అత్యధిక మెజార్టీ సాధించి ముందు వరుసలో నిలిచారు. చివరికి లెక్కించిన పోస్టల్ బ్యాలెట్ లోను కాంగ్రెస్ అభ్యర్థికే పై చేయిగా నిలిచింది. 5,59,906 ఓట్ల మెజార్టీతో రికార్డు సాధించారు. రఘువీర్ రెడ్డితో పోటీపడిన బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు డిపాజిట్ కోల్పోయాయి. ఈ రెండు పార్టీలు రెండో స్థానం కోసం తీవ్రంగా పోటీ పడ్డాయి కేవలం 3వేల ఓట్ల తేడాతో బీజేపీ రెండో స్థానంలో నిలిచింది. మొదట 5 రౌండ్లో బిఆర్ఎస్ రెండో స్థానంలో నిలువగా ఆరో రౌండ్ నుంచి బీజేపీ రెండో స్థానంకు చేరుకుంది. ఆ తర్వాత జరిగిన 24 రౌండ్ వరకు బీజేపీ, బీఆర్ఎస్ కంటే అత్యధిక ఓట్లు సాధించి రెండు స్థానంలో వస్తూ వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో చతికిల పడ్డ బీజేపీ పార్లమెంటు ఎన్నికల్లో మాత్రం అధిక ఓట్లు సాధించి తమ పట్టును పెంచుకుంది. ప్రధానంగా బీఆర్ఎస్ పార్టీ ఓడిపోతుందని ప్రజల్లో విస్తృత ప్రచారం జరగడంతో ఆ పార్టీకి వేయాల్సిన ఓట్లు బీజేపీ బదలాయింపు జరిగాయి. దాని ఫలితంగా బీజేపీకి అధిక ఓట్లు వచ్చాయి. బీఎస్పీ నుంచి పోటీ చేసిన అంజయ్య కంటే దళిత సమాజ్ పార్టీ నుంచి పోటీ చేసిన నందిపాటి జానయ్య కు 10 వేలకు పైగా ఓట్లు రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

భువనగిరి పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి 2లక్షలా 22,213 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అన్ని రౌండ్ లోను కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యత సాధించడంతో అధిక మెజార్టీ వచ్చింది. అందరూ అనుకున్న దానికంటే చామల కిరణ్ కుమార్ రెడ్డికి అత్యధిక మెజార్టీ రావడంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. కాంగ్రెస్కు బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ప్రధాన పోటీ ఇస్తాడని అందరు భావించగా రెండో స్థానంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. గులాబీ పార్టీకి ఆ పార్లమెంట్ నియోజకవర్గంలో కొంతమేరకు పట్టు ఉన్నప్పటికీ కేవలం రెండు లక్షల 50వేల ఓట్లు సాధించి మూడవ స్థానానికి పరిమితమైంది. పేద ప్రజల ఆధార అభిమానులతో బరిలో నిలిచిన సీపీఐ(ఎం)అభ్యర్థి ఎండి. జహంగీర్‌కు అనూహ్యంగా 28,396 ఓట్లు వచ్చాయి. డబ్బులు ఖర్చు పెట్టకుండా పేద ప్రజల ఆదరాభిమానాలతో అన్ని ఓట్లు సాధించడం వెనుక జహంగీర్ నైతికంగా విజయం సాధించారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**నల్లగొండలో కాంగ్రెస్ రికార్డు విజయం**

పార్టీల వారిగా వచ్చిన ఓట్లు

| | |
|---|---|
| కాంగ్రెస్ : | 7,84,337 |
| బీజేపీ : | 2,24,431 |
| బీఆర్ఎస్ : | 2,18,417 |
| బీఎస్పీ. : | 7075 |
| మెజార్టీ : | 5,59,906 |
| **మొత్తం ఓట్లు -** | **17,25,465** |
| **పోలైన ఓట్లు -** | **12,76,008** |

**భువనగిరి పార్లమెంటు పరిధిలో..**

పార్టీల వారీగా వచ్చిన ఓట్లు ..

| | |
|---|---|
| కాంగ్రెస్. : | 6, 23,393 |
| బీజేపీ : | 4,01,380 |
| బీఆర్ఎస్ : | 2,54,655 |
| సీపీఐ(ఎం) : | 28,396 |
| మెజార్టీ : | 2,22,013 |
| **మొత్తం ఓట్లు -** | **18,80,585** |
| **పోలైన ఓట్లు -** | **13,88,579** |

## మిర్యాలగూడలో ఆధిక్యతను చాటిన కాంగ్రెస్

- రెండో స్థానంలో బీజేపీ, మూడో స్థానంలో బీఆర్ఎస్
- 64394 ఓట్ల మెజార్టీ

నవతెలంగాణ -మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజవర్గంలో లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపారు. అసెంబ్లీ ఎన్నికలకు మాదిరిగానే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ వైపు నిలిచి ఆ పార్టీకి ఆధిక్యత ఇచ్చారు. నియోజవర్గంలో 263 పోలింగ్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ మినహా 1,73,334 ఓట్లు నమోదు అయ్యాయి. ఇందులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 99,490 వచ్చాయి. బీజేపీ 36,511 ఓట్లతో రెండో స్థానంలో నిలిచింది. బీఆర్ఎస్ 28,981 ఓట్లతో మూడవ స్థానంతో సరిపెట్టుకుంది. రెండవ స్థానం కోసం బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రధానంగా పోటీపడ్డాయి. నియోజవర్గంలో మొత్తం 22 రౌండ్లుగా ఓట్లు లెక్కించగా ప్రతి రౌండ్ లోను కాంగ్రెస్ అభ్యర్థికి మెజార్టీ వచ్చింది. రెండవ స్థానంలో నిలవాల్సినబీఆర్ఎస్ మూడో స్థానానికి పడిపోయింది. గ్రామస్థాయిలో క్యాడర్ లేకపోయినప్పటికీ మోడీ చరిస్మా బలంగా పనిచేయడంతో బీజేపీ అభ్యర్థికి అత్యధికంగా ఓట్లు నమోదు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయిన బిజెపి పార్లమెంట్ ఎన్నికల్లో 36,511 ఓట్లు సాధించి తమ పట్టు పెంచుకుంది. 22 మంది పోటీ పడగా ప్రధాన పార్టీల మధ్యే పోరు నడిచింది. మిర్యాలగూడకు చెందిన స్వతంత్ర అభ్యర్థి నందిపాటి జానయ్య కు 1374 ,బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి విరగనేని అంజయ్యకు 756 ఓట్లు పడ్డాయి. స్వతంత్ర అభ్యర్థి నాగరాజు బండారు 978 ఓట్లు, ఎం సి పిఐయు స్వతంత్ర అభ్యర్థి వస్కుల మట్టయ్యకు 187 ఓట్లు వచ్చాయి.

## పేకాట స్థావరాలపై దాడులు

- ఏడుగురిపై కేసునమోదు

నవతెలంగాణ-నల్లగొండ

నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని పేకాట స్థావరాలపై విజయపురి టౌన్ పోలీసులు దాడి చేసి ఏడుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్సై సంపత్ తెలిపారు.ఎస్.ఐ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు నమ్మదగిన సమాచారం మేరకు పైలాన్ కాలనీ నందు పేకాట గృహం పై దాడి చేసి కోప్పూరి రమణ,షేక్ ఇమ్రాన్ భాష,దాసరి హనుమంతు, రాంబాబు, ఈర్ల రాజశేఖర్, బండారు వెంకటేశ్వర్లు, వెంకటయ్య వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి వస్తువులను , 4ద్విచక్ర వాహనాలు,11700 రూపాయలను సీజ్ చేసి కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని తెలిపారు.

## మెజార్టీలో రికార్డు సాధించిన రఘువీరారెడ్డి

- తెలుగు రాష్ట్రాల్లోనే అత్యధిక మెజార్టీ
- రావి నారాయణరెడ్డి చరిత్రను తిరగ రాసిన కాంగ్రెస్

నవతెలంగాణ -మిర్యాలగూడ

ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించి నల్గొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి చరిత్ర సృష్టించారు. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులకు డిపాజిట్ రాకుండా ఏకపక్షంగా ఓట్లు సాధించి రికార్డు సాధించారు. నల్గొండ పార్లమెంటు పరిధిలోని నల్గొండ, మిర్యాలగూడ, హుజూర్నగర్, కోదాడ, సూర్యాపేట, నాగార్జునసాగర్, దేవరకొండ నియోజకవర్గాల్లో మెజార్టీ సాధించారు. అత్యధికంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 1,05 లక్షల ఓట్లు మెజార్టీ వచ్చింది. 1951 లో నల్గొండ పార్లమెంట్ ఏర్పడగా మొదటిసారి 1952లో పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. అందులో పిడిఎఫ్ అభ్యర్థులు రావి నారాయణరెడ్డి 2,12,325 ఓట్లు ఓట్లు సాధించగా, సుంకం అచ్చాలు 1,95,230 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులపై రికార్డు విజయం సాధించారు. 2014లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుత్తా సుఖేందర్ రెడ్డి 1,93,156 ఓట్ల మెజార్టీతో మూడో స్థానంలో నిలిచారు. 18 వ సారి జరిగిన ఈ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ఏకంగా 5,52,659 ఓట్ల మెజార్టీతో తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణ భారతదేశంలో రికార్డు సాధించారు. 1971లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో టీపీఎస్ అభ్యర్థి కంచర్ల రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి వెదిరే నరసింహారెడ్డి పై 5,398 అత్యల్ప ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.









**నల్లగొండలో ఎంపీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద దృశ్యాలు**



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
బుధవారం | జూన్ 05, 2024 | www.navatelangana.com

## పాలిటెక్నిక్‌లో గురుకుల విద్యార్థికి రాష్ట్రస్థాయి ర్యాంకు



నవతెలంగాణ-తుంగతుర్తి

సోమవారం విడుదల చేసిన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో మండల కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి కుంభం సూర్యతేజ రెడ్డి రాష్ట్రస్థాయిలో 194వ ర్యాంకు సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గతంలో సూర్యతేజ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనగాంలో నిర్వహించిన సైన్స్ చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్యను అందిస్తూ వివిధ పోటీ పరీక్షలలో ప్రతిభ కనపరిచేలా తీర్చిదిద్దడమే తమ గురుకులం యొక్క ప్రత్యేకత అన్నారు. అనంతరం రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించిన సూర్యతేజ రెడ్డిని పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ మేరకు విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం తోడ్పడుతున్న ఉపాధ్యాయ బృందానికి పాఠశాల ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## విద్యుద్ఘాతంతో ఆవు మృతి



నవతెలంగాణ-చివ్వెంల

విద్యుద్ఘాతంతో పాడి ఆవు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని బండమీది చందుపట్ల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బండమీది చందుపట్ల గ్రామానికి చెందిన మారినేని సుధీర్‌రావుకు చెందిన జెర్సీ ఆవులు మేతకు వెళ్లాయి. తిమ్మాపురం రోడ్ వైపుకు వెళ్లే దారిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తీగలు తెగి ఉండడంతో అది ఆవుకు చుట్టుకొని అక్కడికక్కడే మృతి చెందింది. దాని విలువ సుమారు రూ. 1లక్ష ఉంటుందని, ఆవు చనిపోవడంపై యజమాని సుధీర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర తీగలు తెగిన వెంటనే విద్యుత్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే గ్రామంలో ఇప్పటికే 4 పశువులు చనిపోయాయని ఇప్పటికైనా స్పందించి ట్రాన్స్ ఫార్మర్‌ల దగ్గర షాక్‌కు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

- మంత్రి ఉత్తమ్‌కు ప్రశంశల వెల్లువ
- రఘువీర్ రెడ్డికి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అభినందనలు
- జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



హుజూర్‌నగర్‌లో..

నవతెలంగాణ-హుజూర్‌నగర్

నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డి ఎన్నికల బాధ్యతను రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి తీసుకొని అత్యంత మెజారిటీతో గెలిపిస్తానని మొదటి నుండి అనేక ఎన్నికల వేదికల మీద ఆయన చెప్పినటువంటి విధంగానే రఘువీరారెడ్డికి ఐదున్నర లక్షల భారీ మెజారిటీ రావడం తో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం స్థాయిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులే కాకుండా రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశంసల వెల్లువను కురిపించారు అనుకున్నది సాధించే విధంగా భారీ మెజార్టీ తీసుకురావాలని ఉద్దేశంతో ఒక ప్రణాళికతో ముందుకు ఆయన వెళ్ళాడు అంతే కాకుండా సిపిఎం సిపిఐ మరియు ఇతర వామపక్ష పార్టీలు ఇతర పార్టీల సహకారం కూడా తీసుకొని



పాలకీడులో..

ముందుకు వెళ్లారు దీంతో రఘువీరారెడ్డి గెలుపు నల్లేరుపై నడక మాదిరిగా సాగింది మొదటి నుండి హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గం లో భారీ మెజార్టీ తీసుకువస్తానని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పలు సందర్భాల్లో తెలియజేశారు అదేవిధంగా హుజూర్నగర్ నియోజకవర్గం పరిధిలో ఒక లక్ష 5వేల మెజారిటీ కోదాడ నియోజకవర్గం పరిధిలో 95 వేల మెజార్టీ వచ్చేలా కృషి చేశారు నల్లగొండ పార్లమెంట్ స్థాయిలో నాయకులను అంత కూడా కలుపుకొని ముందుకు వెళ్లడం వల్లనే ఈ మెజారిటీ సాధ్యమైంది ఏది ఏమైనా తన లక్ష్యం నెరవేరినందుకు హర్షం వ్యక్తం చేస్తూ అందుకు కృషి చేసిన కార్యకర్తలకు మిత్రపక్షాల నాయకులకు ఓటర్లకు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

**పాలకీడు:**

నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి భారీ మెజార్టీని సాధించడం పట్ల ఆ పార్టీ మండల నాయకత్వం శుభాకాంక్షలు తెలిపింది. తమ మండలంలో అత్యధికంగా 9,349 ఓట్ల మెజారిటీ రావడం పట్ల హర్షం వ్యక్తం చేసింది. పార్టీ కార్యకర్తలకు, పొత్తులో భాగంగా సహకారం అందించిన మిత్రపక్షాలకు, మండల ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపింది. మండలంలోని 22 గ్రామాల్లో ఏర్పాటు చేసిన 27 బూతుల్లో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్, బీజేపీల కన్నా పైచేయి సాధించింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు స్వగ్రామం జానపహాడ్‌లో అత్యధికంగా 905 ఓట్ల మెజారిటీ రాగా, బొత్తలపాలెం గ్రామంలో 727 ఓట్ల మెజారిటీ వచ్చింది. రానున్న రోజుల్లో మంత్రివర్యులు, కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుస్తామని, ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు



నూతనకల్..

పరుస్తామని నాయకత్వం తెలిపింది. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు, ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్, జెడ్పీటీసీ బుజ్జి మోతిలాల్ నాయక్, వైస్ ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నరసింహారావు, ఎంపీటీసీ మీసాల ఉపేందర్, వైస్ ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

**నూతనకల్:**

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయోత్సవ సంబరాలను మంగళవారం మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై నిర్వహించారు. బాణసంచా కాల్చారు. కేక్ కట్ చేసి మిఠాయిని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య, మండల నాయకులు చురకంటి చంద్రారెడ్డి, పగిల్ల అశోక్ రెడ్డి, బాణాల మల్లారెడ్డి, పన్నాల మల్లారెడ్డి కూసు వెంకన్న పులుసు రవి బత్తుల నాగమల్లుగ్రామ యూత్ అధ్యక్షులు నెల్లుట్ల మహేష్ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు ఉప్పుల మురళి, నాయకులు చిదుముల్ల గంగారెడ్డి, బత్తిని వెంకటేష్, బండపల్లి లింగయ్య, జూలూరు కేశవ చారి, జెట్టి అశోక్, వీరమల్ల భాను, ఆసిఫ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**కోదాడరూరల్:**

నల్లగొండ పార్లమెంట్ స్థానంలో భారీ మెజారిటీతో కుందూరు రఘువీర్ రెడ్డి గెలిచిన సందర్భంగా శాసనసభ్యులు పద్మావతి ఉత్తమ్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా నల్గొండలోని మాజీ సీఎల్పీ లీడర్ జానారెడ్డి నివాసంలో వారిని కలిసి పుష్పగుచ్ఛలతో అభినందించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన కోదాడ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీఎల్పీ లీడర్ జానారెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,



కోదాడ రూరల్..

దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాపుగల్లులో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు**

పార్లమెంట్ ఎన్నికలలో నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా మండల పరిధిలోని కాపుగల్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు మిఠాయిలు పంచిపెట్టారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు నంబూరి సూర్యం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కాసాని రామారావు, పంగులూరి రమేష్,



కోదాడ రూరల్..

ముత్తవరపు వీరయ్య, కాసాని వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలగిరి:**

మంగళవారం వెలువడిన జరిగిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యర్థులైన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్, బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌లపై 2,22,249 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. వారి గెలుపుతో తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో మరియు మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ బాణసంచాలు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇది ప్రజాపాలన విజయమని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలే నేడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందని ఆయన అన్నారు.అలాగే తెలంగాణ రాష్ట్రంలో 8 స్థానాలను గెలిచి తమ సత్తా నిరూపించిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఓట్ల ద్వారా తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా నామరూపాలు లేకుండా పోవడం ఖాయమని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని ఆయన చెప్పారు. ఇప్పటికే వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సంకేపల్లి కొండల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు, పీఏసీఎస్ చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్,



తిరుమలగిరిలో..

మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మూల అశోక్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్, ఎండి హాఫిజ్, పత్తేపురం సుధాకర్, రామోజీ తదితరులు పాల్గొన్నారు.

**చామల కిరణ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు..**

లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యర్థులైన బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్, బీఆర్ఎస్ అభ్యర్థి అయిన క్యామ మల్లేష్ యాదవ్‌లపై ఘన విజయం సాధించడంతో.. ఈ మేరకు విజయ ఆనందంతో కౌంటింగ్ కేంద్రం నుండి బయటకు వచ్చిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని తిరుమలగిరి



తిరుమలగిరిలో..

మండల కాంగ్రెస్ నాయకులు మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జిమ్మిలాల్ వారిని మర్యాదపూర్వకంగా కలిసిప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.




## రాష్ట్రంలో అధికార పార్టీకి దీటుగా బీజేపీ

- బీజేపీ రాష్ట్ర నాయకులు అంజి యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్రంలో అధికార పార్టీకి దీటుగా ఎంపీ స్థానాలు బీజేపీ సాధించిందని ఆ పార్టీ రాష్ట్రనాయకులు డా మల్లెబోయిన అంజి యాదవ్ యాదవ్ అన్నారు. మంగళవారం దేశవ్యాప్తంగా వెలువడిన ఫలితాలను దృష్టిలో పెట్టుకొని పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు, ఇప్పుడు పాలిస్తున్న పాలకుల మాయ మాటలు ఇక నమ్మే పరిస్థితి లేక బీజేపీకి మద్దతు ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే 2028 ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు. దేశంలో మూడోసారి బీజేపీకి ఇంత గణనీయమైన మార్పు రావడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై ప్రజలు మూడోసారి పట్టం కట్టారని అన్నారు. కోదాడ నియోజకవర్గంలో గత ఎన్నికలతో పోల్చుకుంటే గణనీయంగా బీజేపీ ఓటు బ్యాంకు గ్రామస్థాయి నుండి పెరిగిందని గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పటల్ నుండి రంగా థియేటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి రంగా థియేటర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాణాల సాయి శర్మ, బుర్ర నవీన్, రౌత్ కళ్యాణ్, బి లచ్చు నాయక్, చింతకుంట్ల సతీష్, నాగేశ్వరరావు, రఘు, సతీష్, రాజశేఖర్, వెంకన్న, నవీన్, లింగయ్య, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో టీడీపీ గెలుపు పట్ల హర్షాతిరేకాలు

- ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం
- జిల్లాలోని పలు ప్రాంతాల్లో టీడీపీ శ్రేణుల సంబరాలు
- తెలంగాణలోనూ పుంజుకుంటామని ధీమా వ్యక్తం



చిలుకూరులో..

నవతెలంగాణ-చిలుకూరు

తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో గెలవడం తెలంగాణ ప్రజలకు శుభ సూచికమని టీడీపీ మండల అధ్యక్షులు సాతులూరి గురవయ్య అన్నారు. మంగళవారం ఎన్నికల ఫలితాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ విజయం సాధించడంపై మండల కేంద్రంలో హుజూర్నగర్ కోదాడ జాతీయ రహదారిపై టీడీపీ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలుగుదేశం పార్టీ పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొండా సోమయ్య కొల్లు సత్యనారాయణ పట్టా నాగరాజు ఎస్కే మస్తాన్ గుండు వీరబాబు మరీదు శ్రీను జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కోదాడ రూరల్..

**కోదాడరూరల్ :**

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ కూటమి ఘన విజయం సాధించడంతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదీశ్వరరావు ఆధ్వర్యంలో పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో టపాసులు పేలూస్తూ సంబరాలు చేశారు. అనంతరం స్వీట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ఉప్పగండ్ల శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ క్రాస్‌రోడ్‌లో..**

ఏపీలో జగన్ పాలనకు చరమగీతం పాడి తెలుగుదేశం కూటమిని అధికారంలోకి తీసుకువచ్చిన ఆంధ్రప్రజలందరికీ వందనాలు తెలియజేస్తూ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం గెలుపు సంబరాలను కోదాడ క్రాస్ రోడ్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు మాట్లాడుతూ ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్చి అన్న క్యాంటీన్ మూసివేసి ప్రజా నేత చంద్రబాబును జైల్లో పెట్టి రాజధాని లేని రాష్ట్రంగా మార్చిన సైకో జగన్ వైయస్సార్ పార్టీని ఓడించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు గుండ్లపల్లి సురేష్, తెలుగుదేశం రాష్ట్ర సెక్రటరీ భయ్యా నారాయణ, కోడె వాసు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉప్పగండ్ల శ్రీనివాసరావు, చాపల శ్రీను,



కోదాడ రూరల్..

కొండ సోమయ్య, కొల్లు సత్యనారాయణ, రేవంత్ రెడ్డి, ముత్తవరపు కోటేశ్వరరావు, హరి, రామ్మోహన్, హబీబ్, కొత్త రాంబాబు, ముంద్ర రామారావు, ముంద్ర రవి, బాబా, రామయ్య, సహదేవ్, రాంబాబు, రోశయ్య, సుబ్బారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం పట్ల నేరేడుచర్లలో తెలుగుదేశం పార్టీ, జనసేన, చంద్రబాబు అభిమానుల ఆధ్వర్యంలో విజయోత్సవాన్ని జరుపుకున్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, పాల్వాయి రమేష్ జనసేన నియోజకవర్గం కన్వీనర్ సరికొప్పుల



నేరేడుచర్లలో..

నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలి వద్ద బాణసంచా పేల్చి అనంతరం బాణసంచాతో మేళ తాళాలతో డబ్బు చప్పుడులతో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ జెండాలు చేతబుని వీధి వీధినా భారీ ఊరేగింపు నిర్వహించారు. మతాబులు కాలుస్తూ అనంతరం కేక్ కట్ చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు



మద్దిరాల

జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మద్దిరాల:**

ఏపీలో టీడీపీ ఘనవిజయం సాధించడంతో మండల నాయకులు పాల్వాయి బాలయ్య ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి టీడీపీ అభిమానులు పార్టీ కార్యకర్తలు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు నిశ్శబ్దంగా ఉన్న పార్టీ నాయకులు టీడీపీ ఆంధ్రప్రదేశ్‌లో భారీ విజయం సాధించడంతో కొత్త ఉత్సాహం వచ్చినట్లు కార్యకర్తలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్వాయి బాలయ్య, సిలువేరు బాలకృష్ణ, ఆకుల రమేష్, ఆకుల మల్లేష్, కొడిశాల లింగన్న, బరపటి శ్రీనివాస్, సాయి ప్రమోద్, తునికి ఉమేష్ గౌడ్, నెల్లుట్ల నవీన్, తొనుకునూరు రమేష్, యాకయ్యా తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్:**

ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ఘన విజయం సాధించినందుకు హుజూర్నగర్ పట్టణంలో టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జగన్ పాలనలో పూర్తిగా అభివృద్ధి ఆగిపోయిందని ప్రజలు వైఎస్ఆర్ పార్టీకి తగిన



హుజూర్‌నగర్‌లో..

గుణపాఠం చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్ ఇన్‌చార్జ్ మండవ వెంకటేశ్వర్లు గౌడ్ పట్టణ కార్యదర్శి కొమ్ము గాని వెంకటేశ్వర్లు టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి సీతల రోశపతి గౌరవ అధ్యక్షుడు తమ్మిశెట్టి రాములు మండల పార్టీ అధ్యక్షులు కష్టాల కనకరత్నం గరిడేపల్లి మండల పార్టీ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు బీసీ సెల్ కార్యదర్శి చల్లా వంశీ శీలం నాగరాజు విజయ్ చల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం)కు ఓటేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

**నవతెలంగాణ-భువనగిరిఅర్బన్**



భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం)కు ఓటేసిన ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ తెలిపారు.మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో బీజేపీని ఓడించే లక్ష్యాన్ని చేరుకున్నామన్నారు.ఎన్నికల్లో రాజకీయ ప్రచారాన్ని బాగా నిర్వహిం చామన్నారు.సీపీఐ(ఎం) ప్రజా పోరాటాలను ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజల్లోకి తీసుకెళ్లగలిగామని తెలిపారు.ఎన్నికల్లో తిరగడం వల్ల అనేక ప్రజా సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. జిల్లాలో మరింతగా ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తా మన్నారు.ఎన్నికల్లో అహర్నిశలు కష్టపడ్డ కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, ఓటేసి ప్రతిఒక్కరికి పార్టీ జిల్లా కమిటీ తరపున విప్లవ అభినందనలు తెలిపారు.

## స్పీకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**



రాష్ట్ర శాసనసభ స్పీకర్,వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ జన్మ దినాన్ని పురస్కరించుకొని మంగళ వారం వికారాబాద్‌లో స్పీకర్ క్యాంపు కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, బీర్ల ఐలయ్య మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన అర్చకులతో ఆశీర్వచనం అందజేసి, యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి చిత్రపటాన్ని, లడ్డూ ప్రసాదం అందజేశారు.కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి పలువురి శుభాకాంక్షలు

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

భువనగిరి పార్లమెంట్ స్థానంలో బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌పై 2,22,249 ఓట్లతో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడిగా గెలుపొందిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ని రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భువనగిరి, తుంగతుర్తి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందులసామేలు, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డితో కలిసి విజయోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఆయన్ను అభినందించారు. ఆలేరు,భువనగిరి నియోజకవర్గాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా చామలను కోరారు.గెలుపొందిన సందర్భంగా రంగులు చల్లుకొని మిఠాయిలు తినిపించారు. సోనియా,రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి, రాష్ట్ర నాయకురాలు బొజ్జ సంధ్యారెడ్డి పాల్గొన్నారు.



## రావి నారాయణరెడ్డి కాంస్య విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

**నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్**

భువనగిరి మండలంలోని బొల్లేపల్లి గ్రామంలో రావినారాయణరెడ్డి 117వ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కాంస్యవిగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జులై నెల చివరికల్లా పూర్తయి, నెలాఖరున కాంస్య విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఉంటుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లామంత్రి, స్థానికశాసనసభ్యులు,పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీ విగ్రహావిష్కరణకు ఆహ్వానిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీనివాస్, కార్యదర్శి రావిసుఖేష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పడాలభాస్కర్‌రావు, సంయుక్త కార్యదర్శి రావి హేమంత్ రెడ్డి, కోశాధికారి తిరుమణిదాసు వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారు భువనగిరి సత్యనారాయణ, సలహాదారు రావి ప్రభాకర్‌రెడ్డి, కార్యనిర్వాహక సభ్యులు గడ్డం విజయభార్గవ్, కత్రోజు విజయకుమార్, సీలోజు రాజ లింగం, సీలోజు లక్ష్మణాచారి, మాజీ సర్పంచ్ మద్దిబాల్‌రెడ్డి,ఎంపీటీసీ గడ్డమీదివీరయ్య, మాజీ జెడ్పీటీసీ సందెల సుధాకర్ పాల్గొన్నారు.



## అందరికీ ధన్యవాదాలు:ఎమ్మెల్యే వేముల వీరేశం

- నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు తినిపించిన ఎమ్మెల్యే

**నవతెలంగాణ-రామన్నపేట**

భువనగిరి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామలకిరణ్‌కుమార్‌రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీ ఇచ్చిన మండల, నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మంగళవారం భువనగిరి జిల్లాకేంద్రానికి వెళ్తూ మండల కేంద్రంలో కొద్దిసేపు ఆగి విజయోత్సవ సంతోషాన్ని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పంచుకున్నారు.సుభాష్ సెంటర్‌లో ఆ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా కాలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎంతో చిత్తశుద్ధితో కష్టపడి పనిచేశార, ప్రతి ఒక్కర్ని కాపాడుకుంటానని ఆయన సందర్భంగా తెలిపారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో మరోమారు ఓటు వేసి అత్యధిక మెజార్టీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా సంక్షేమాన్ని ఇంకా మెరుగ్గా అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, నాయకులు జినుకల ప్రభాకర్, ఎంపీటీసీ మహమ్మద్ రెహాన్, గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, జేల్లా వెంకటేశం, సాల్వేర్ లింగం, కొలుసుల ప్రసాద్, మోటే రమేష్, ఎండి నాసర్, బొడ్డు శంకరయ్య, గురుకు శివ, బట్టే సంతోష్, కొమ్ము శేఖర్, కేశవదాసు వెంకటేశం, పల్లపురవి, నంగునూరు యాదయ్య, మహబూబ్ అలీ, మినుముల సందీప్, ఆముద లక్ష్మణ్, ఎండి కరీం, సీపీఐ నాయకులు కల్లెం రామచంద్రం పాల్గొన్నారు.



## ఆర్థికసాయం అందజేసిన ఎంపీటీసీ మహేందర్‌రెడ్డి

**నవతెలంగాణ-రామన్నపేట**

మండలంలోని ఎల్లంకి గ్రామంలో అనారోగ్యంతో జినుక కిష్టయ్య మంగళవారం మృతి చెందడంతో గ్రామ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేలనుఆర్థికసాయంగా కుటుంబసభ్యులకు అందజేశారు.భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మత్స్యశాఖ అధ్యక్షులు కర్రె రమేశ్, మాజీ ఉపసర్పంచ్ పోచబోయిన నర్సింహ, ఐఎన్టీయుసి నాయకులు తాటిపాముల లింగస్వామి, కిరణ్, కాంగ్రెస్ నాయకులు నకిరేకంటి ఎల్లయ్య, రవి, అవనగంటి హరీష్, కర్రే మల్లేష్, జినుక కుమార్, సాయిలు, బర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి మైండ్‌బ్లాక్ చేసిన కాంగ్రెస్

- భారీ మెజార్టీతో భువనగిరిని కైవసం చేసుకున్న కాంగ్రెస్
- 2,22,170 ఓట్ల మెజార్టీ సాధించిన కాంగ్రెస్

**నవతెలంగాణ-భువనగిరి**

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ 2 లక్షల 22 వేల 170 ఓట్లతో భారీ విజయాన్ని కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కైవసం చేసుకున్నారు. మొదటి రౌండ్ నుండి 23 రౌండ్ల వరకు కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంది.పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి కాంగ్రెస్ పార్టీ 6,29,143 సాధించి తన సమీప ప్రత్యర్థి పై 2,22,170 ఓట్లతో గెలిచారు. బిజెపి అభ్యర్థి4,06, 973 ఓట్లు సాధించి ద్వితీయ స్థానంలో ఉండగా, బీఆర్ఎస్ పార్టీ 2,56187 ఓట్లతో తృతీయ స్థానం, సీపీఐ(ఎం)28,730 ఓట్లతో నాలుగో స్థానంలో ఉన్నది. స్వతంత్ర అభ్యర్థులు అందరూ 6000 ఓట్లలోపనే ఉన్నారు.

మొదటి రౌండ్ నుండి ఆధిక్యత కాంగ్రెస్ అభ్యర్థి తన సమీప అభ్యర్థి బీజేపీపై మొదటి రౌండు నుండి ఆధిపత్యాన్ని కొనసాగించారు. మొదటి రౌండ్లో కాంగ్రెస్ పార్టీ తమ సమీప అభ్యర్థి పై 9800 ఓట్లు, రెండవ రౌండ్లో 18,295, మూడవ రౌండ్లో 26,083 ఓట్లు, నాలుగో రౌండ్లో 37,872, ఐదవ రౌండ్లో 46,793,ఆరవ రౌండ్ లో 58,684 ఏడవ రౌండ్లో 67 027, ఎనిమిదో రౌండ్లో 77,211 9వ రౌండ్‌లో 91, 692, పదవ రౌండ్‌లో 1,01,0 46, 11వ రౌండ్‌లో 1,08,88 ఓట్లు 12వ రౌండ్‌లో1,17,308 ఓట్లు, 13 రౌండ్‌లో 1,27,400 కోట్లు 14 వ రౌండ్‌లో 1,41, 251 ఓట్లు, 15వ రౌండ్‌లో 1,55,023, 16 వ రౌండ్‌లో 1,69,933, 17వ రౌండ్‌లో1,846 626, 18 వ రౌండ్‌లో 1, 95,419, 19వ రౌండ్‌లో 203,540, 20వ రౌండ్ 2,09,914, 21 రౌండ్‌లో2,15, 673, 22 రౌండ్లో 2,21,276,రౌండ్‌లో2,22,170ఓట్ల మెజార్టీతో గెలిచారు.

**బీజేపీకి మైండ్ బ్లాక్**

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలుస్తామని ఊహించిన బీజేపీకి ఫలితాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యాయి. మొదటి రౌండ్ నుండి కాంగ్రెస్ ఆధిపత్యంతో ముందంజలో ఉంది.ఇది తెలుసుకున్న బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కౌంటింగ్ హాల్‌కు రాకుండానే వెళ్లిపోయారు. కేంద్రంలో బీజేపీకి మెజార్టీ సీట్లు వచ్చిన స్థానిక నాయకులలో అసంతృప్తి ఉంది. కేంద్రంలో మోడీ భువనగిరిలో బూర అనే నినాదం బెడిసికొట్టింది. అదేవిధంగా బీఆర్ఎస్ నాయకుడు క్యామ మల్లేష్ కౌంటింగ్‌హాల్‌కు రాలేదు ముఖ్యమైన నాయకులు కౌంటింగ్ వద్దకు రాలేదు.ముందస్తుగా వారు ఓడిపోతామని ప్రిపరేషన్‌లో ఉన్నారు.

**ఆనందంలో కాంగ్రెస్ శ్రేణులు.**

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో ఆ పార్టీ శ్రేణులు ఆనందంలో మునిగితేలాయి. నియోజకవర్గంలో మొదటిసారి ఎన్నికల జరిగినప్పుడు ఒక లక్ష పైచిలుకు ఓట్లు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పొందగా బూర నర్సయ్యగౌడ్ 30 వేల పైచిలుకు ఓట్లతో గెలుపొందగా మూడవసారి



కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఐదువేల పైచిలుకు ఓట్లతో మాత్రమే గెలుపొందారు.కానీ నాలుగోసారి ఎవరూ ఊహించని విధంగా 2,22,170 విజయం సాధించారు.

**చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఘనవిజయం సాధించడం సంతోషం**

భువనగిరిపార్లమెంట్ గడ్డపై కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఘనవిజయం సాధించడం సంతోషంగా ఉందని, ఈ గెలుపు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి, రాహుల్‌గాంధీకి అంకితమని భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరిలోని పార్లమెంట్ ఎన్నికలకౌంటింగ్ కేంద్రం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. భువనగిరి గడ్డ కాంగ్రెస్ అడ్డ అని పార్లమెంట్ ప్రజలు నిరూపించారన్నారు. భువనగిరి పార్లమెంట్‌లో చామల కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించిన భువనగిరి ప్రజలకు కతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.భువనగిరి అడ్డ మీద మరో సారి కాంగ్రెస్ గెలుపు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఈ భూమి ,ఆకాశం ఉన్నంత కాలం తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీని తెలంగాణ ప్రజలు మరువరని చెప్పారు. భువనగిరి ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టి సోనియాగాంధీ రుణం తీర్చుకున్నారని వెల్లడించారు. భువనగిరి ఎంపీ గెలుపునకు కృషి చేసిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తన మీద నమ్మకంతో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల బాధ్యత అప్పగించిన అధిష్టానం నమ్మకాన్ని భువనగిరి ప్రజలు నిలబెట్టారని చెప్పారు.

**రాజకీయాలకు అతీతంగా సేవ చేస్తా.**
**కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి**

నన్ను గెలిపిన ప్రజలకు కులమతాలకు ,రాజకీయాలకు అతీతంగా సేవ చేస్తా భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. లెక్కింపు కేంద్రం వద్ద ఆయన మాట్లాడారు.భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఆరుగురు ఎమ్మెల్యేలను ఏ విదంగా గెలిపించిన ప్రజలు నన్ను కూడా ఆశీర్వదించి గలిపించారని తెలిపారు.కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి తీసుకొని బ్రహ్మాండమైన మెజార్టీ ఇచ్చారని తెలిపారు. ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించారని తెలిపారు.

**దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునే ఆలోచన చేశారు**
**ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**

దేశంలో ప్రజాస్వామాన్ని కాపాడుకోవడం కోసం ప్రజలు ఆలోచన చేసి ఇండియా కూటమి అభ్యర్థులను గెలింపుచోవడం జరిగిందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆయన కౌటింగ్ కేంద్రం వద్ద మాట్లాడారు.దేశంలో నరేంద్రమోడీ పాలనకు చేరమగీతం పాడారని తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడం కోసం దేశ ప్రజలు అలోచన చేశారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజాపాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మద్దతుగా నిలించి ఎంపీ ఎన్నికల్లో భారీ మేజార్టీతో ఎంపీలను గెలిపించారన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి వచ్చిన మెజార్టీ చూస్తే చాలా సంతోషంగా ఉందన్నారు.స్థానిక ఎంపీతో కలిసి భువనగిరి పార్లమెంట్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు.

**మెజార్టీ ఇచ్చిన ఓటర్లుకు కృతజ్ఞతలు**
**ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి**

పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీ ఓటు వేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడారు. అంచనాల మేరకు ఓట్లు వచ్చినట్లు తెలిపారు.చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి భువనగిరి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎంపీగా చామల గెలుపుతో సంబురాలు

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఆలేరు మండలకేంద్రంలో కాంగ్రెస్ భువనగిరి ఎంపీగా మంగళవారం చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయంసాధించడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బైక్‌ర్యాలీ నిర్వహించారు.బాణాసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, మండలఅధ్యక్షుడు కొండరాజు వెంకటేశ్వరాజు, ఎంపీపీ గంధమల్ల అశోక్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, ఎమ్మెస్ విజయ్‌కుమార్, బిజాని భాస్కర్, ఆరె ప్రశాంత్, ఎగిడి రవి, కానుగు బాలరాజ్, మల్లెల శ్రీకాంత్ కూళ్ల



బొమ్మలరామారంలో..

నరసింహులు, ,ముదికొండ శ్రీకాంత్, తుంగ కుమార్, గాజుల వెంకటేష్, కలకుంట్ల లోకేష్, ఉట్కూరి సురేష్ ,జూకంటి సంపత్, సముద్రాల సత్యం, చిక్క శ్రవణ్, చింత కింది రామాంజనేయులు,పోరెల్ల సతీష్,బరిగెశ్రీనివాస్, బొంతపల్లి మధుకుమార్, అంగిడి ఆంజనేయులు, కాసులభాస్కర్, చకిలం శ్రీనివాస్, రాపెల్లివిక్రమ్, పర్రె రమేష్, అంజిరెడ్డి, మామిడాల అంజయ్య, అదృష్టరావు, తదితరులు పాల్గొన్నారు.

**బొమ్మలరామారం:** భువననగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ సంబరాలను మండలంలోని రామలింగపల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించి, బాణాసంచా కాల్చారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. మెజార్టీ ఇచ్చినందుకు గాను మండల ప్రజలకు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఏర్వ హేమంత్‌రెడ్డి, తాజా మాజా సర్పంచ్ యంజాల కళా సత్య నారాయణ, గ్రామ యువకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ఆలేరులో...

**చౌటుప్పల్:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలో భువనగిరి ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం పట్ల చౌటుప్పల్ పట్టణకేంద్రంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో బాణాసంచా కాల్చి విజయోత్సవ సంబురాలు నిర్వహి ంచారు. స్వీట్లు పంచారు. నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ బ్లాక్, మున్సిపాలిటీ, మండల అధ్యక్షులు ఆకులఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, బోయ దేవేందర్, నాయకులు మొగుదాల రమేశ్‌గౌడ్, ఎమ్‌డి.బాబాషరీఫ్, కామిశెట్టి భాస్కర్, పోలోజు శ్రీనివాస్‌చారి, ఊదరి నర్సింహా పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో..

# ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, జనసేన కూటమి గెలుపు పట్ల హర్షం



భువనగిరిలో...

**నవతెలంగాణ-భువనగిరిఅర్బన్**

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు దేశం,జనసేన,బీజేపీకూటమి ఘనవిజయం సాధించిన సందర్భంగా భువనగిరిలో టీడీపీ పట్టణ అధ్యక్షులు బచ్చు శ్రీనివాసగుప్తా ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు.నాయకులు, కార్యకర్తలతో కలిసి మిఠాయిలు పంచి పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు దూసరి చంద్రశేఖర్ గౌడ్,పార్లమెంట్ కార్యదర్శి మాటూరి శ్రీనివాస్,రైతు కార్యదర్శి నాయిని విద్యాసాగర్,నాయకులు సిరికొండసైదులు, మాటూరి ఆంజనేయులు, ఇటుకలస్వామి, బర్లయాదిరెడ్డి,దాసరికృష్ణ,కనకయ్య,మార్క్,కోటేశ్,జనసేన జిల్లాఅధ్యక్షులు మచ్చకిరణ్ గౌడ్,గణేష్, మహేష్,దిలీప్, టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**రామన్నపేట:** ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన పార్టీలు భారీ మెజార్టీతో విజయం సాధించడంతో మంగళవారం మండలకేంద్రంలోని సుభాష్‌సెంటర్‌లో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, మిఠాయి పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నకిరేకంటి గణేష్, తెలుగు యువత మండల అధ్యక్షుడు ఫజల్, మండల పట్టణ అధ్యక్షులు దండిగా రాములు, మండల అధికార ప్రతినిధి బత్తుల సత్యం, ఉప్పలప్రభాకర్, వడ్లకొండ సత్తయ్య, తెలుగు యువత మండల నాయకులు పోచబోయిన మల్లేష్, కందాల రాజేష్, కాట్రేగు సంజీవ తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేటలో

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | జూన్ 05. 2024 | www.navatelangana.com


## సాయిజశ్వంతిని అభినందించిన మేడి హరికృష్ణ

నవతెలంగాణ-చిట్యాల టౌన్

చిట్యాల మండల పరిధిలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన నెక్కంటి సాయిజస్వంతి జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపిక అయిన సందర్భంగా మంగళవారం ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ చైర్మెన్ మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానిరి ఎంతగానో దోహద పడుతా యన్నారు.విద్యార్థులు గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవకులు భోజరాజు శకుంతల మరియు, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము,తదితరులు పాల్గొన్నారు.



## నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

నవతెలంగాణ-చిట్యాల టౌన్

మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో ముత్యాలమ్మ గుడి దగ్గరలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ సోమవారం రాత్రి పేలడంతో కరెంట్ సమస్య ఏర్పడింది. మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం , చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి సహకారంతో విద్యుత్ శాఖ ఏఈ కృషితో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ని ఏర్పాటు చేశారు.సమస్య పరిష్కారానికి సహకారం అందించిన ఎమ్మెల్యే ,మున్సిపల్ చైర్మన్ , విద్యుత్ శాఖ ఏఈ , విద్యుత్ శాఖ సిబ్బందికి పదవ వార్డ్ కౌన్సిలర్ సిలువేరు మౌనిక శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.



# రామచంద్రాన్ని పరామర్శించిన సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ-చిట్యాల టౌన్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, వట్టిమర్తి గ్రామ మాజీ సర్పంచ్ రాచమళ్ళ రాంచంద్రం దంపతులను ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య మంగళవారం పరామర్శించారు. కొద్ది రోజుల క్రితం కాలుజారి కింద పడి ఆపరేషన్ చేయించుకొని చికిత్స పొందుతున్న రామచంద్రంను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వట్టిమర్తి గ్రామంలో ఇరువై ఎనిమిది సంవత్సరాల పాటు సుదీర్ఘ కాలం సర్పంచ్ గా సేవలందించి, పార్టీ డివిజన్, జిల్లా కమిటీ సభ్యులు గా, వివిధ ప్రజా సంఘాల నాయకులుగా నిజాయితీగా పని చేసిన అనుభవం గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య, గ్రామ శాఖ నాయకులు బూరుగు విజయకుమార్,బూరుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో వెదురు బొంగుల షాపు యజమాని మృతి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

విద్యుద్ఘాతంతో బొంగుల షాపు యజమాని మృతి చెందిన సంఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై నర్ర అంతి రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... నార్కట్ పల్లి గ్రామానికి చెందిన జొర్రిగల శ్రీనివాస్ ( 45 ) మేదరి పని చేసుకుంటూ జీవితాన్ని సాగిస్తున్నారు. రోజువారి పని లాగానే మంగళవారం ఉదయం వెదురు బొంగుల షాపు వద్దకు వెళ్లి వుడ్ కటింగ్ మిషన్ తో వెదురు బొంగులను కట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు మిషన్ ద్వారా అతని రెండు కాళ్లకు కరెంట్ షాక్ తగిలి కింద పడిపోయారు. మృతుని కూతురు భార్య చూసి 108 అంబులెన్స్ లో స్థానిక కామినేని హాస్పిటల్ తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయినాడు. మృతుని కూతురు జోర్రీగల సాయి నవ్య ఫిర్యాదు చేయగా ఎస్సై అంతిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సీపీఐ(ఎం) లక్ష్యం నెరవేరింది

- బీజేపీ విధానాలను ఎండగట్టింది
- సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-భువనగిరి

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి తను అనుకున్న లక్ష్యం చేరుకుందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. వివిధ రాజకీయ పార్టీల విధానాలను ఎండగడుతూ పార్టీ చరిత్రను ప్రజలకు గుర్తు చేసిందన్నారు.ప్రస్తుత దుర్భరమైన పరిస్థితుల్లో సీపీఐ(ఎం) 28,730 ఓట్లు సాధించడం ఓటర్లు ఓటు వేయడం అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్యం అపహాస్యం చేసే విధంగా వారు వీరు అని భేదం లేకుండా ఈ ఎన్నికల్లో డబ్బులు ప్రలోభాలకు ఓటర్ల గురిచేసారన్నారు ఈ నీచమైన సంస్కృతిని ఎండగట్టడానికే తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర పార్టీ నిర్ణయం మేరకు బోనగిరిలో పోటీ చేయాలని దీని ద్వారా రాజకీయ క్యాంపెయిన నిర్వహించడానికి పోటీ చేశామన్నారు.బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో తెలియజేయడానికి వారిని చైతన్యవంతం చేయడానికి ఈ ఎన్నికలు దోహదపడ్డాయన్నారు.పార్టీ చరిత్ర పోరాటాలు ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించడం జరిగిందన్నారు..కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడనికి పార్టీ ఒత్తిడి చేస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత పవిత్రమైనదన్నారు.నిజాయితీగా పని చేసే వాళ్లను ప్రజా ఉద్యమాలను చేసే వాళ్లను సరిగా రాజకీయ పార్టీలను గెలిపించాలని ఇది ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రజా ఉద్యమాల ద్వారానే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు.

**సీపీఐ(ఎం) రౌండ్‌వారీగా వివరాలు**

సీపీఐ(ఎం) మొదటిరౌండ్‌లో 3208, రెండో రౌండ్‌లో 2741, 3వ రౌండ్ లో 1838 నాలుగవ రౌండులో 2,891,5వ రౌండ్ లో 2216, 6 వ రౌండ్1755, ఏడవ రౌండ్ 1359, 8 రౌండ్ 872, 9వ రౌండు 1231,10 రౌండ్ 1047,11 రౌండ్ 910, 12వ రౌండ్ 656, 13 రౌండ్ ఒక వెయ్యి తొమ్మిది, 14వ రౌండు 1072,15వ రౌండ్ 10 85, 16వ రౌండ్ 1227, 17 రౌండు 1009, 18వ రౌండ్ 672, 19 వ రౌండ్ 390,20వ రౌండ్ 516, 21 రౌండ్ 302, 22వ రౌండ్ 357,23వ రౌండ్ 49, పోస్టల్ బ్యాలెట్ 318 ఓట్లు వచ్చాయి.

**నోటాకు 4571 ఓట్లు**

భువనగిరి పార్లమెంట్ఎన్నికలలో నోటాకు 4571 ఓట్లు వచ్చాయి. ప్రతి రౌండ్‌లో నోటాకు ఓటర్లు ఓటు వేశారు.



## టీడీపీ విజయం పట్ల హర్షం

- బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్న టీడీపీ శ్రేణులు
- ప్రజలు రాక్షస పాలన నుండి విముక్తి పొందారు
- ఎల్‌వీ యాదవ్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఏపీలో టీడీపీ విజయం పట్ల నల్లగొండ జిల్లాలోనిఆఆపార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకుంటూ సంబరాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నల్లగొండ నియోజక వర్గ ఇన్చార్జి ఎల్వీ. యాదవ్ మాట్లాడుతూ ఏపీలో టీడీపీగెలవడం పట్ల పార్టీ నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపే నాయకుడు చంద్రబాబు నాయుడు ఏపీలో తిరిగి అధికారాన్ని చేపట్టడం శుభపరిణామం అన్నారు. ఇరు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఏం కావాలని ఆశించారో ఆ కళ నేడు సహకారం అయిందన్నారు. ఏపీలోని ప్రజలు రాక్షసపాలన నుండి విముక్తి పొందాలని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం సుమారు 5 సంవత్సరాలు దౌర్జన్య పాలనను, అరాచకపాలనను తట్టుకోలేకపోయారని, ఏమి చేయలేక సరైన సమయంలో తమ ఓటుతో సరిఅయిన తీర్పు ఇచ్చారని అన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండు వెంకటేశ్వర్లు, కూరెళ్ల విజయ్ కుమార్, ఆకునూరి సత్యనారాయణ, ఎంకెఐ సిద్ధిక్, కొండేటి దయాకర్, మహేశ్వరం గోపాల్, పాలడుగు నాగరాజు, గోగుల నాగరాజు, వనమా మనోహర్, తేలు రవి, బొంత రమేష్, కాంచనపల్లి క్రాంతి కుమార్, దాడి మధుసూదన్ రెడ్డి, గంగాధర్ స్వరాజ్, బొంత అనిత, బూతం వెంకటయ్య, కూరపాటి కిషోర్, దండేంపల్లి శంకర్, కోడిదల విజయ్, కటేకుంట్ల శివ, అరెళ్ల, కొండల్, భూతం మంజుల తదితరులు పాల్గొన్నారు.

**కేతెపల్లి:**ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కూటమి అధిక సీట్లు గెలుచుకుని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాబోతుండటంతో కేతేపల్లి మండలంలోని చీకడగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంబడి రమేష్ హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. బాణాసంచా కాల్చారు. సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడంతో ఆంధ్ర ప్రదేశ్ కు మరల మంచి రోజులు వచ్చాయి అని చెప్పారు.

## 28,730 ఓట్లు సాధించిన సీపీఐ(ఎం)

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఇలాంటి పరలోకాలకు డబ్బు పంపిణీ లేకుండా నికార్సైన కార్యకర్తలతో బరిలో దిగిన సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ 28,730 ఓట్లు సాధించారు. గత ఎన్నికల్లో సీపీఐ వామపక్షాలతో కలిసి గత ఎన్నికలలో 27 వేల పైచిలుకు ఓట్లు సాధించింది.సీపీఐ(ఎం)ఒంటరిగా పోటీ చేసి 28,730 ఓట్లు సాధించింది. తన బలాన్ని నిరూపించుకుంది. కాంగ్రెస్, బీజేపీ,బీఆర్ఎస్ లు సామాన్య ప్రజలను ప్రలోభాలకు గురి చేయకుంటే సీపీఐ(ఎం) లక్ష ఓట్ల వరకు సాధించే అవకాశం ఉండేది.

# కాంగ్రెస్ విజయోత్సవ సంబురాలు

నవతెలంగాణ-చండూరు

భువననగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయోత్సవ సంబరాలను మంగళవారం మున్సిపల్ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి, డీజే ఆటపాటలతో మనసంచా కాల్చి ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. 6301 మెజార్టీ ఇచ్చినందుకు గాను చండూరు మండల ప్రజలకు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం, డాక్టర్ కోడి శ్రీనివాసులు, జిల్లా నాయకులు దోటి వెంకటేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్,ఎంపీటీసీ పల్లె వెంకన్న,నల్లగంటి మల్లేష్, మంచుకొండ సంజయ్, భీమనపల్లి శేఖర్ గౌడ్, బూత రాజు వేణు భూతరాజు దశరథ, సపిడి రాములు, కావాలి ఆంజనేయులు, గండూరి జనార్ధన్, కల్లెట్ల మారయ్య, తదితరులు పాల్గొన్నారు.



చండూరులో...



చిట్యాలలో..

**చిట్యాల టౌన్ :** నల్లగొండ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గలా లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి లు విజయం సాధించడం పట్ల చిట్యాల పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భవనాసంచ కాల్చి, మిఠాయిలు పంచి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పట్టణ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, రెమిడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, పార్టీ నాయకుడు ఎండి ఇబ్రహీం, ఏళ్ల చంద్రశేఖర్, మేడిశెట్టి ఉమాశంకర్ ,ఏర్పుల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లగొండడెస్క్ :** పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా కుందూరు రఘువీర్ రెడ్డి 5 లక్షల52 వేల పై చిలుకు మెజార్టీతో గెలుపు పట్ల నందికొండ మున్సిపాలిటీ మూడవ వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ మంగళవారం హర్షం వ్యక్తం చేశారు.అనంతరం మూడో వార్డులో ఇంటింటికి తిరిగి స్వీట్లు పంపిణీ చేసి బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంత పెద్ద భారీ మెజార్టీని ఇచ్చిన నల్లగొండ పార్లమెంటులోని ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం భారీ మెజారిటీతో గెలుపొందిన రఘువీర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అల్ ఇండియా బంజారా సేవాసంఘం సాగర్ పట్టణ అధ్యక్షుడు మోహన్ నాయక్,నరసింహ రావు(చిన్ని),జనార్దన్,కండేలా వెంకటేశ్వర్లు మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నాగార్జునసాగర్‌లో...



## బంగారు షాపులో ఐటీ, జీఎస్టీ అధికారులు తనిఖీలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలో మంగళవారం సాయంత్రం నుండి రాత్రి వరకు అక్రమ బంగారం వ్యాపారి శ్రీదేవీ ట్రేడర్స్ పేర ఉన్న షాపులో ఐటీ, జిఎస్టీ అధికారులు సోదాలు నిర్వహించారు. దీంతో పట్టణంలోని బంగారం షాపులన్ని మూసి ఉంచారు. ఎలాంటి జీఎస్టీ చెల్లించకుండా చెన్నై నుండి అక్రమంగా బంగారం మిర్యాలగూడకు చెందిన వ్యాపారి కొంతమందిని బస్సుల్లో పంపించి, బంగారం తీసుకొచ్చే సమయంలో కార్లుగానీ రైళ్లలో వస్తూ విషయాన్ని పసిగట్టిన ఏపీ పోలీసులు అక్రమ బంగారం రవాణా చేసే వారిని అదుపులోకి తీసుకున్నారు. వారు ఎలాంటి జిఎస్టీ చెల్లించకుండా తీసుకు వస్తున్నారని తెలిసి పొట్టి శ్రీరాములు జిల్లా కావలి మండలం ముసునూరు టోల్ ప్లాజా వద్ద సుమతీ, తేజశ్రీ,, యాదమ్మ , పర్వీన్, శివమ్మల నుండి రూ.1.61ల విలువైన అక్రమ బంగారం స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేశారు. వెంకటాచలం టోల్ ప్లాజా వద్ద కారులో తరలిస్తున్న 1.658 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. అక్రమ రవాణ చేసే వారంతా మిర్యాలగూడకు చెందిన వారు కావడంతో ఐటీ, జీఎస్టీ అధికారులు సోదాలు చేయడానికి వచ్చారు. మొత్తం గంటల తరబడి సోదా చేసిన అధికారులు విలేఖరులకు సమాచారం ఇవ్వకుండా వెళ్ళారు.

## నేడు మాసకల్యాణం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ఈ నెల 5న బుధవారం రోజు మాస శివరాత్రి సందర్భంగా ఉదయం 11 గంటలకు మాస కళ్యాణం కళ్యాణం నిర్వహించనున్నట్లు శివాలయం చైర్మన్ ఉప్పల రమేష్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## తాజ్‌పూర్‌లో 368 నుండి బీఆర్ఎస్ లీడ్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి 368 ఓట్లు అత్యధికంగా వచ్చాయి. మొత్తం ఓట్లు 1012 కు గాను బీఆర్ఎస్ 568, కాంగ్రెస్ 250, బీజేపీ 177, బీఆర్ఎస్ లీడ్ 368 ఓట్లు రాగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆది నుండి ఆధిక్యమే

- 552659 ఓట్లతో గెలుపొందిన రఘువీర్‌రెడ్డి
- అత్యధికంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో లక్షా 5 వేల మెజార్టీ
- అత్యల్పంగా నల్లగొండ నియోజకవర్గంలో 52 వేల మెజార్టీ

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్లగొండ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి జరిగిన పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్లను మంగళవారం లెక్కించారు. ఓట్ల లెక్కింపు కోసం 7 హాళ్ల 98 టేబుల్లలో 24 రౌండ్ల ఓట్ల లెక్కింపు జరిగింది. కాగా మొదటి నుండి చివరి వరకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ఆదిత్యం కనబరిచారు. ఇందులో ఒకటి నుండి ముడు రౌండ్ల వరకు బిఆర్ఎస్ రెండవ స్థానంలో నిలిచింది. ఇక నాలుగు నుండి 24 వ రౌండ్ వరకు బిఆర్ఎస్ ను వెనుకకు నెట్టి బిజెపి రెండో స్థానానికి చేరింది. చివరకు అత్యధిక మెజార్టీతో 552659 రఘువీర్ రెడ్డి ఘన విజయం సాధించారు. కాగా అత్యధికంగా హుజూర్నగర్ నియోజకవర్గంలో లక్ష అయిదు వేల అత్యధిక మెజార్టీ రాగా, నల్లగొండ నియోజకవర్గం లో 52,000 మెజార్టీ వచ్చింది.ఇక టీఎస్పీ పార్టీ అభ్యర్థి నందిపాటి జానయ్యకు 10832ఓట్లు రావడం విశేషం.జానయ్య గత 2014 నుండినేటి వరకు ప్రతి అసెంబ్లీ, పార్లమెంటు, ఉప ఎన్నికల్లో కూడా పోటీ చేస్తూ వస్తున్నారు.

**రౌండ్ల వారిగా వివరాలు పరిశీలిస్తే....**

మొదటి రౌండ్లో బీఎస్పీ పార్టీకి 434 బిఆర్ఎస్ 11796, కాంగ్రెస్ 37984, బిజెపికి 10970 ఓట్లు పోలయ్యాయి.రెండవ రౌండ్లో బీఎస్పీ కి 384 బిఆర్ఎస్ 12743, కాంగ్రెస్ 39947, బిజెపికి 12167 ఓట్లు పోలయ్యాయి.మూడవ రౌండ్లో బీఎస్పీ కి 345, బిఆర్ఎస్ 11549, కాంగ్రెస్ 34010, బిజెపికి 11185 ఓట్లు పోలయ్యాయి.నాల్గవ రౌండ్ లో బీఎస్పీ కి 319, బిఆర్ఎస్ 9831, కాంగ్రెస్ 33195 బిజెపికి 12723 ఓట్లు పోలయ్యాయి.ఐదవ రౌండ్ లో బీఎస్పీ కి 281, బిఆర్ఎస్ 10219, కాంగ్రెస్ 36615, బిజెపికి 11649 ఓట్లు పోలయ్యాయి.ఆరవ రౌండ్ లో బీఎస్పీ కి 297, బిఆర్ఎస్ 8964, కాంగ్రెస్ 40934, బిజెపికి 13548 ఓట్లు పోలయ్యాయి.ఏడవ రౌండ్లో బీఎస్పీ కి 204, బిఆర్ఎస్ 7908, కాంగ్రెస్ 38453, బిజెపికి 14376 ఓట్లు పోలయ్యాయి.ఎనిమిదవ రౌండ్లో బీఎస్పీ కి 220, బిఆర్ఎస్ 9159, కాంగ్రెస్ 36706, బిజెపికి 12772 ఓట్లు పోలయ్యాయి.తొమ్మిదవ రౌండ్లో బీఎస్పీ కి 294, బిఆర్ఎస్ 9879, కాంగ్రెస్ 36922, బిజెపికి 13808 ఓట్లు పోలయ్యాయి.పదవ రౌండ్లో బీఎస్పీ కి 323, బిఆర్ఎస్ 10565, కాంగ్రెస్ 34809, బిజెపికి 12728 ఓట్లు పోలయ్యాయి.11వ రౌండ్లో బీఎస్పీ కి 313, బిఆర్ఎస్ 9342, కాంగ్రెస్ 36219, బిజెపికి 11708 ఓట్లు పోలయ్యాయి.12వ రౌండ్ లో బీఎస్పీ కి 345, బిఆర్ఎస్ 10852, కాంగ్రెస్ 38121, బిజెపికి 10797 ఓట్లు పోలయ్యాయి.13వ రౌండ్ లో బీఎస్పీ కి 285, బిఆర్ఎస్ 10471, కాంగ్రెస్ 36085, బిజెపికి 11034 ఓట్లు పోలయ్యాయి.14 వ రౌండ్ లో బీఎస్పీ కి 311, బిఆర్ఎస్ 10495, కాంగ్రెస్ 34463, బిజెపికి 7833 ఓట్లు పోలయ్యాయి.15 వ రౌండ్ లో బీఎస్పీ కి 685, బిఆర్ఎస్ 10146, కాంగ్రెస్ 39381, బిజెపికి 8858 ఓట్లు పోలయ్యాయి.16వ రౌండ్లో బీఎస్పీ కి 307, బిఆర్ఎస్ 10036, కాంగ్రెస్ 38309, బిజెపికి 9167 ఓట్లు పోలయ్యాయి.17వ రౌండ్లో బీఎస్పీ కి 367, బిఆర్ఎస్ 10280, కాంగ్రెస్ 38345, బిజెపికి 8151 ఓట్లు పోలయ్యాయి. 18 వ రౌండ్లో బీఎస్పీ కి 356, బిఆర్ఎస్ 11773, కాంగ్రెస్ 38132, బిజెపికి 7188 ఓట్లు పోలయ్యాయి.19 రౌండ్లో బీఎస్పీ కి 332, బిఆర్ఎస్ 10253, కాంగ్రెస్ 36193, బిజెపికి 8169 ఓట్లు పోలయ్యాయి.20వ రౌండ్ లో బీఎస్పీ కి 252, బిఆర్ఎస్ 7692, కాంగ్రెస్ 28179, బిజెపికి 6233 ఓట్లు పోలయ్యాయి.21 వ రౌండ్లో బీఎస్పీ కి 278, బిఆర్ఎస్ 6764, కాంగ్రెస్ 24634, బిజెపికి 4462 ఓట్లు పోలయ్యాయి.22 వ రౌండ్లో బీఎస్పీ కి 159, బిఆర్ఎస్ 5297, కాంగ్రెస్ 15566, బిజెపికి 2556 ఓట్లు పోలయ్యాయి.23వ రౌండ్ లో బీఎస్పీ కి 35, బిఆర్ఎస్ 1300, కాంగ్రెస్ 3311, బిజెపికి 486 ఓట్లు పోలయ్యాయి.24వ రౌండ్లో బీఎస్పీ కి 14, బిఆర్ఎస్ 631, కాంగ్రెస్ 1752, బిజెపికి 261 ఓట్లు పోలయ్యాయి. మొత్తంగా బీఎస్పీ అభ్యర్థికి 7075, బిఆర్ఎస్ అభ్యర్థికి 216681, కాంగ్రెస్ అభ్యర్థికి 772264, బిజెపి అభ్యర్థికి 219605 ఓట్లు పోలయ్యాయి.పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు సంబంధించి లెక్కింపు ఉదయమే ప్రారంభమైన రౌండ్ల వారిగా 24 రౌండ్లు పూర్తయ్యాకే పోస్టల్ బ్యాలెట్ లో పోలైన ఓట్లను వెల్లడించారు. వాటిని పరిశీలిస్తే బీఎస్పీకి 102, బిఆర్ఎస్ కు 1736, కాంగ్రెస్ కు 12073, బిజెపి 4826 ఓట్లు పోలయ్యాయి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం జూన్ 05, 2024 www.navatelangana.com

## వేద విద్యలో విద్యార్థి ప్రతిభ



నవతెలంగాణ- నకిరేకల్

గుంటూరులో నిర్వహించిన వేద విద్యలో మూలం పట్టాను అతి చిన్న వయసులో పొందిన వేద విద్యార్థి సుద్దాల లక్ష్మి వైష్ణవ్ ను మంగళవారం నకిరేకల్ బ్రాహ్మణ సంఘం (గాయత్రి వైదిక బ్రాహ్మణ పరిషత్) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ బాలాజీ, ఏవీఎం విద్యాసంస్థల చైర్మన్ కందాల పాపిరెడ్డి, శ్రీకృష్ణ నర్సింగ్ హెూమ్ వైద్యులు గౌతమ్ రెడ్డి, సుష్మ ముఖ్య అతిథులు హాజరై విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ పరిషత్ సంఘ అధ్యక్షులు పగిడిమర్రి వెంకటేశ్వర శర్మ , మధుసూదన శర్మ, దుర్గి మురళి, వావిలాల రామలింగయ్యశర్మ , లక్ష్మీప్రసాద్, ఫణి శర్మ , త్రినేత్ర, పగిడిమర్రి నవీన్, దేశరాజ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కోసం క్రైస్తవుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మోటకొండూర్



మోటకొండూర్ మండలంలోని సికిందర్‌నగర్ గ్రామంలోని చర్చిలో మంగళవారం వర్షాల కోసం క్రైస్తవులు ప్రత్యేక పూజలు చేశారు. చర్చి గురువు బాలస్వామి గాగారపు మాట్లాడుతూ రైతు పంట పండించే ఆరంభం కాబట్టి లోకమంతా స్థిరమైన వర్షాలు పడి రైతులంతా సుభిక్షంగా ఉండాలని దేవున్ని ప్రార్థించినట్టు తెలిపారు.గ్రామ అధ్యక్షులు పోలిశెట్టి ఆల్ఫోన్స్, పోలిశెట్టి ఏసురత్నం, మదాను అజయ్‌కుమార్, గ్రామ క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.



## సౌమ్య కుటుంబాన్ని ప్రభుత్వం అందుకోవాలి

- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

అమెరికాలో ఉన్నత చదువు అభ్యసించడానికి వేళ్లి అక్కడ రోడ్డు ప్రమాదంలో మరణించిన యాదగిరిపల్లికి చెందిన గుడ్ల సౌమ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు.మంగళవారం సౌమ్య కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు.నిరుపేద కుటుంబానికి చెందిన సౌమ్య తల్లిదండ్రులు ఇంటిని తాకట్టు పెట్టి అప్పులు చేసి పైచదువుల కోసం పంపితే అక్కడ మరణించడం బాదకరమన్నారు.తానా వారి సహకారంతో సౌమ్య మృతదేహాన్ని ఇక్కడకు తీసుకొచ్చామన్నారు.తల్లిదండ్రులకు భారం కాకుండా ప్రభుత్వాలే ఫీజులు భరించాలన్నారు.పరామర్శించిన వారిలో మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి గోదశ్రీరాములు, నాయకులు బోలగాని సత్యనారాయణ, కల్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, బండి జంగమ్మ, ఏశాల అశోక్, పేరబోయిన పెంటయ్య, కల్లేపల్లి మహేందర్,బబ్బూరి శ్రీధర్,పేరబోయిన మహేందర్,రాయగిరి బాలకిషన్,ఆరే పుష్ప, తదితరులు పాల్గొన్నారు.



## జనసేన నాయకుల విజయోత్సవ సంబురాలు

నవతెలంగాణ-చౌటుప్పల్

ఆంధ్రప్రదేశ్‌లో జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి చారిత్రాత్మక విజయం సాధించినందున మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జన సైనికులంతా కలిసి టపాకాయలు పేల్చుతూ మిఠాయిలు పంచుతూ విజయోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పర్నె శివారెడ్డి, తొర్పునూరి లింగస్వామిగౌడ్, పెద్దగోని లింగస్వామి, కల్లెట్లరాజు, మర్ల శ్రీశైలం, రేహన్, పల్చం శ్రీకాంత్, కృష్ణారెడ్డి, శివారెడ్డి, అంజి, సుల్తాన్ రాజు, శివరామ్ పాల్గొన్నారు.



## ఆంధ్రాలో ఎన్డీఏ కూటమి గెలుపు.. చౌటుప్పల్‌లో సంబురాలు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలో నారా చంద్రబాబునాయుడు, నందమూరి తారక రామారావు అభిమానుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో ఎన్‌డీఏ కూటమి గెలుపు సందర్భంగా మంగళవారం బాణాసంచాలు కాల్చి స్వీట్లు తినిపించుకున్నారు. నందమూరి తారక రామారావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబురాలు చేసుకున్నారు.ఈ కార్యక్రంలో దేప శ్యాంసుందర్ ముదిరాజ్,దేప నగేశ్, అత్తాపురం భూపాల్‌రెడ్డి,మునుకుంట్ల నర్సింహ, బుర్ర ముత్యాలు,పబ్బు శ్రీనివాస్,యండి సాదిక్, అయోధ్య,శేఖర్, భిక్షపతి, సాయినేత, విజయ్, లింగస్వామి,బంటి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



రాజపేటలో..



భువనగిరి కలెక్టరేట్

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తలు స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.బాణాసంచా కాల్చి ఘనంగా సంబురాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం



సంస్థాన్‌నారాయణపురంలో..

ప్రశాంత్ కటకం గణేష్,, డొంకెన భాస్కర్ బింగి నరేందర్, పిట్టల నరేష్, కలకుంట్ల సంపత్, కలకుంట్ల భాస్కర్, ఎలిగేటి మధు, బత్తెం అశోక్, బాతెం కిరణ్, మాదురీ భారత్, గడ్డమిది రాజు, బతమ్ సాయి, ఉచ్చేంతల స్వామి, కటకం శివ,బాను పాల్గొన్నారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులుగా కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా మండలకేంద్రంలో ఘనంగా సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కాంగ్రెస్ మండలఅధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మహేందర్‌గౌడ్, జిల్లా రాష్ట్ర నియోజకవర్గ మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.మహాత్మాగాంధీ కూడలి వద్ద నినాదాలు చేస్తూ స్వీట్ల పంపిణీ చేశారు. బాణాసంచా కాల్చారు.

**చామలకు ధ్రువీకరణ పత్రం అందజేసిన ఎన్నికల అధికారి**

**భువనగిరికలెక్టరేట్:**

భువనగిరి పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి భువనగిరి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జెండగే ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇన్‌చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

**సంస్థాన్‌నారాయణపురం:**

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిన సందర్భంగా భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంగళవారం మండల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్,కాంగ్రెస్ మండల నాయకులు మునగాల రమణారెడ్డి,మహ్మదాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్,దంటికి నర్సింహ, నల్లబోతు నాగార్జున,ఉబ్బు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**బొమ్మలరామారం :**

పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో మంగళవారం వెలువడిన నేపథ్యంలో



భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకులు మాదిరెడ్డి ముకుందారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## ఈదురుగాలి బీభత్సం

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో వీచిన ఈదురుగాలికి మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన పండుగ గంగులు ఇంటి పైకప్పులు లేచి కొట్టుకుపోయాయి.కొన్ని చెట్లు నేలమట్టమయ్యాయి.ఒక్కసారిగా వచ్చిన ఉరుములు, మెరుపులకు, ఈదురుగాలికి గ్రామప్రజలు ఉలిక్కిపడ్డారు.



## పట్టపగలే లైట్లు వెలుగుతున్నా పట్టింపు లేదా..?

- మండలంలో పలు గ్రామాల్లో రాత్రింబవళ్ళు వెలుగుతున్న వీధి దీపాలు
- వందలాది యూనిట్ల కరెంటు వృథా

నవతెలంగాణ-పెద్దవూర

మండలం లోని ఏ గ్రామంలో చూసినా వీధి దీపాలు పగలు, రాత్రి అనే తేడా లేకుండా వెలుగుతున్న గ్రామ పంచాయితీ సిబ్బంది పర్యవేక్షణ లోపంతో వారి నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపిస్తున్నాయి. మండలం లో 26 పంచాయతీ లలో 24 అవాస గ్రామాలు కలువు కోని మొత్తం 50 గ్రామాలు న్నాయి. అందులో 30 కి పైగా అవాస గ్రామాల్లో వీధి లైట్లు గత రెండేళ్లుగా వెలుగుతూనే వున్నాయి.దీంతో విలువైన విద్యుత్ వృథా అవుతుందన్న విమర్శలు మండలం వెల్లువెత్తుతున్నాయి. వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను గ్రామపంచాయతీ సిబ్బంది, పాలకవర్గం పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. మండలం లోని కొన్ని గ్రామాలలో కొన్ని స్తంభాల వద్ద అసలే రాత్రిపూట వీధిలైట్లు వెలగడం లేదని. ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తుంటే కొన్ని స్తంభాల వద్ద పగలు రాత్రి తేడా లేకుండా వృథాగా వీధి దీపాలు వెలుగుతున్నాయి.గ్రామాల్లో నిరంతరం వెలుగుతూన్న విధి దీపాలను ఆర్పేది ఎవరీ బాధ్యత అని ప్రశ్నిస్తున్నారు.



పగలు రాత్రి తేడా లేకుండా వెలుగు తుండంతో వందలాది యూనిట్ల విద్యుత్ వృథా అవుతుంది. ప్రభుత్వం నిరంతరం విద్యుత్ని అందించడానికి వేలకోట్లు వెచ్చిస్తున్న.. విద్యుత్తును ఆదా చేయాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా కొన్ని గ్రామాల్లో అఫ్ ఆన్ స్విచ్ లు ఏర్పాటు చేసిన వాటిని ఆర్పే వారు లేరు. కొన్ని గ్రామాల్లోకి ఆఫ్ ఆన్ స్విచ్ లు లేవు దింతో పగలు, రాత్రి, వెలుగుతూనే వున్నాయి. దీంతో గ్రామ పంచాయతీలకు వేల రూపాయల బిల్లులు వస్తున్నాయి. మండలం లోని నాయినవాణికుంట, నాయినవాని కుంట తండా, లో రాత్రి పగలు తేడా లేకుండా వెలుగుతూనే వున్నాయి.అధికారులు స్పందించి గ్రామాల్లో వీధిలైట్లకు ఆఫ్ ఆన్ స్విచ్ లు ఏర్పాటు చేసి ప్రతి నిత్యం ఉదయం ఆర్పేలా చూడాలని మండలకోరుతున్నారు.

## జేసీజే మోడల్ టెస్టును జయప్రదం చేయాలి

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జ్ (జెసిజే) మోడల్ టెస్టును జయప్రదం చేయాలని ఐలూ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 9న ఉదయం10 గంటలకు అంబేద్కర్ లా కళాశాలలో హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలో నిర్వహించడం జరుగుతుందన్నారు.అభిరుచి కలిగిన అభ్యర్థులందరూ జెసిజె మోడల్ టెస్ట్‌కు హాజరై జయప్రదం చేయాలని కోరారు.ప్రకటన విడుదల చేసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షుడు కుక్కదూగ సోమయ్య, తద్క మోహన్, పాల్వంచ జగతయ్య, సహాయకార్యదర్శి బోల్లపల్లికుమార్, సీస్ శ్రీనివాస్, చింతల రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు కిషన్ ఉన్నారు.

## నేడు ఆలయంలో రుద్రాభిషేకం

నవతెలంగాణ-రాజాపేట

మండలకేంద్రంలోని శ్రీ రామకృష్ణసాయి మందిరంలో బుధవారం మాసశివరాత్రి సందర్భంగా సాయంత్రం 6 గంటలకు రుద్రాభిషేకములు పంచామృతాభిషేకములు, ఫలరసాభిషేక ములు విశేష అభిషేకాలు జరుగుతాయని ఆలయ ట్రస్ట్ సభ్యులు, అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు తెలిపారు మంగళవారం వారు వివరాలు చెబుతూ భక్త మహాశయులు సంప్రదాయ దుస్తులు ధరించి స్వామి వారి అభిషేకములో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకుని బోళాశంకరుని కృపకు పాత్రులు కావాలని కోరారు.